సాక్షి
తిరుపతి

సోమవారం ; 6 ; నవంబర్ ; 2023



చోరీ కేసులో ఐదుగురి అరెస్టు

చోరీ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి, రూ.40 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. - 8లో



ప్రత్యక్ష ఎన్నికలతో అవినీతి అంతం

ప్రధాని, సీఎం పదవులకు ప్రత్యక్ష ఎన్నిక నిర్వహిస్తే, అవినీతిని అంతం చేయవచ్చని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. - 8లో



పవర్ ఫుల్

ఉమ్మడి జిల్లాలో మెరుగైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నూతనంగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తోంది. - 8లో

న్యూస్‌రీల్

కలెక్టరేట్‌లో నేడు స్పందన

తిరుపతి అర్బన్: తిరుపతి కలెక్టరేట్‌లో సోమవారం యథావిధిగా స్పందన నిర్వహించనున్నట్లు అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు హాజరుకావాలని చెప్పారు. అర్జీలను రాయడానికి ముగ్గురు వీఆర్వోలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

బీసీలందరూ పూలే వారసులుగా మెలగాలి



సంఘీభావం తెలుపుతున్న బీసీ నేతలు

తిరుపతి కల్చరల్: బీసీలందరూ ఒకే కుటుంబంలా ఐక్యతతో పూలే వారసులుగా మెలగాలని బీసీ నేతలు పిలుపు నిచ్చారు. బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రథమ మహాసభ ఆదివారం ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించారు. దీనికి బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివ పూర్ణయ్య, బట్టా భాస్కర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో శ్రీహరి, డీఆర్‌వో పెంచల కిషోర్ పాల్గొని ప్రసంగించారు. బీసీలందరూ ఒకే కుటుంబ సభ్యులనే భావన రావాలని, మన ముందున్న కర్తవ్యాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభ తీర్మానాలను ప్రవేశపెట్టి సుమారు 100 మందికి ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు వెంకటనారాయణ, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ.సత్యనారాయణ, వంకిపురం పవన్, వీర కిరణ్, మునికేశవులు, సునీల్ దత్, గిరి, శ్రీనివాస్, వెంకటసుబ్బయ్య, బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆస్తులకు శాశ్వత భద్రతే ప్రభుత్వ లక్ష్యం

తిరుపతి అర్బన్: ఆస్తులకు శాశ్వతభద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూముల సర్వేలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలల్లో జరుగుతున్న స్వామిత్వ (గ్రామ కంఠం పేరుతో ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, వ్యక్తిగత ఇల్లు, ఖాళీ స్థలాల కొల కొలతల నిమిత్తం) సర్వే కోసం గ్రామపంచాయతీ అధికారులు గ్రౌండ్ ట్రూతింగ్ నోటీసులు జారీ చేసిన సమయంలో సంబంధిత యజమానులు అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని సూచించారు. వెంటనే ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాల నకల్లను అందజేయనున్నట్లు వివరించారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో 60 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, 31 గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. 23 గ్రామాలు అబాది సెక్షన్ 13 నోటిఫికేషన్ పొంది ఉన్నాయని, మూడు గ్రామాలల్లో శాశ్వత గృహ హక్కు ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయనున్నట్లు వివరించారు. శాశ్వత గృహ హక్కు, ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాల ద్వారా గృహాలను క్రయ విక్రయాలకు, బ్యాంకులలో రుణాలు మంజూరుకు అవకాశం ఉటుందన్నారు.

భక్తజన బోయకొండ

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మతల్లి దీవెనల కోసం భక్తులు ఆదివారం తరలివచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేశారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు ఉదయం నుంచే అమ్మవారి దర్శనం విచ్చేశారు. సుమారు 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఉంటారని అధికారులు తెలిపారు. బోయకొండలో ఎటుచూసినా భక్తజన సందడి కనిపించింది. కోర్కెలు తీరిన భక్తులు పిండి, నూనెదీపాలు, దీవెలతో మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ఫిబ్రవరి లోపు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్‌ను జనవరి నుంచి ఫిబ్రవరి నెలాఖరు లోపు ఇవ్వాలని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను పంపవచ్చని తెలిపారు. అనారోగ్యంతోఉన్న పెన్షనర్లు నిర్ణీత దరఖాస్తులో ఫొటోలు అతికించి కుటుంబ సభ్యుల ద్వారా సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు వీడియో కాల్ ద్వారా పెన్షనర్‌ను చూసి దరఖాస్తును ఆమోదిస్తారని తెలిపారు.

మేఘమాల..ఆనంద హేల!



తొలిసంధ్య వేళలో ఆకాశాన్ని కప్పేసిన వెండి మబ్బులు.. వాటిని చీల్చుకుంటూ బంగారు వర్ణంతో బయటకొచ్చిన భానుడి లేలేత కిరణాలు.. మిట్టమధ్యాహ్నం నిర్మలాకాశంలో ఉరిమిన భాస్కరుడి భగభగలు.. పొద్దువాలే కొద్దీ అంబరాన్ని కమ్మేసిన కరి మబ్బులు.. సాయంసంధ్యా సమయాన ఉరుములుమెరుపులతో కూడిన వాన చినుకులు.. ఇవీ ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు తిరుపతి జిల్లాలో కనిపించిన దృశ్యాలు.. గత కొంతకాలంగా వర్షాల లేమితో మోడువారిన జీవితాలకు చిగురు తొడిగేలా చిరుజల్లులు పలకరించాయి. బతుకుదెరువు కోసం బక్కచిక్కిన రైతన్నలకు ఆశలు చిగురింపజేశాయి. వర్షానందంతో సాగుదాం అంటూ బాసటగా నిలిచాయి. – సాక్షి, తిరుపతి





ఇటీవల చంద్రగిరిలో ఓటర్ల నమోదు క్యాంప్‌ను పరిశీలిస్తున్న తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి

ఓటు నమోదుకు తరలిరండి

- డిసెంబర్ 9వ తేదీ వరకు అవకాశం
- యువత త్వరపడాలి
- జాబితాలో ఓటును సరిచూసుకోండి

తిరుపతి అర్బన్: ఓటు ప్రజాస్వామ్యానికి ఆయువు. అలాంటి ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ సాధించుకోవాలి. ఎవరికైనా లేకుంటే వారు దరఖాస్తు చేసుకోవడానికి ముందుకురావాలి. గతంలో మాదిరిగా ప్రభుత్వ కార్యాలయాలు, బీఎల్‌వోల చుట్టూ తిరిగే పనిలేదు. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు. ఇంటి నుంచే కొత్త ఓటును ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌలభ్యం కల్పించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీగా ఓటర్ల ప్రక్రియను చేపడుతోంది. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ సూచనలను పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. ఓ వైపు కొత్త ఓటర్లను నమోదు చేస్తూనే, మరోవైపు మృతి చెందిన వారితోపాటు డబుల్ ఎంట్రీ ఓట్లను తొలగిస్తున్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నారు.

కొత్త ఓటర్ల నమోదు

జిల్లాలో అక్టోబర్ నాటికి కొత్త ఓటర్లు 89,542 మంది దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు జిల్లాలో ఓటర్ల తొలగింపునకు 53,534 దరఖాస్తులు అందుకున్నారు. వాటిని నిశితంగా పరిశీలించి తొలగింపు ప్రక్రియ చేపట్టారు. కొత్త ఓటర్లు వచ్చే 9వ తేదీ వరకు ఫారం–6లో కింద దరఖాస్తు చేసుకోవచ్చు. జిల్లాలో తాజాగా విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం చూస్తే 2,130 పోలింగ్ కేంద్రాల్లో 17,62,205 ఓట్లు నమోదయ్యాయి.

ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

ప్రధానంగా యువత ఓటుహక్కును వినియోగించుకోవడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 4, 5 తేదీల్లో శిబిరాలను ఏర్పాటు చేశారు. డిసెంబర్ 2, 3 తేదీల్లోను శిబిరాలను నిర్వహించనున్నారు. పెద్ద ఎత్తున కళాశాలల్లో యువతకు ఓటు నమోదు చేసుకోవాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును అందించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

ఓట్లు సవరిద్దాం

ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఫారం–8 ద్వారా ఇప్పటికే 1,33,002 దరఖాస్తులను అందుకున్నారు. వార్డు, గ్రామ సచివాలయ పరిధిలోని చేర్పులు, మార్పులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా...

గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలి. తర్వాత భాషను సెలెక్ట్ చేసు కుని రిజిస్టర్ చేయించుకోవాలి. తర్వాత మీ ఓటు ఉందో లేదో నాలుగు మార్గాల ద్వారా చెక్ చేసుకోవచ్చు.

బార్ కోడ్ స్కానింగ్

పాత ఓటరు కార్డు ముందు భాగంలో బార్‌కోడ్ ఉంటుంది. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లోని బార్‌కోడ్ ఆప్షన్ ఎంపిక చేసుకుని క్లిక్ చేస్తే మీ ఓటు వివరాలు స్పష్టంగా వస్తాయి. క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఓటు వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. వెబ్‌సైట్ ద్వారా ఓటర్స్ సర్వీస్ పోర్టల్‌లోనూ తెలుసుకోవచ్చు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఈఓ, ఆంధ్రాఎన్ఐసీ.ఇన్, కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌వీఎస్‌పీ.ఇన్‌లో, ఓటర్స్ ఈసీఐ, జీఓవీ..ఇన్ వెబ్‌సైట్లో వివరాలను సరిచూసుకోవచ్చు. అప్పటికీ మీకు సందేహాలు ఉంటే 1950 నంబర్‌కు కాల్ చేసి సూచనలు తీసుకోవచ్చు.

ముందుకు రండి



"అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నాం. ఓటు విలువను తెలుసుకునేలా యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నాం. ఆ మేరకు కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చాం. ఓటు నమోదుకు యువత ముందుకు రావాలి. ఓటర్ల తుది జాబితా వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ప్రచురిస్తాం. కొత్త ఓట్ల నమోదుకు బీఎల్‌వోలు చురుగ్గా పనిచేస్తున్నారు. – కే.వెంకటరమణారెడ్డి, కలెక్టర్, తిరుపతి జిల్లా

రేపు మెగా పశువైద్య శిబిరం

- వేదిక బండారుపల్లి గ్రామం
- 1000 పశువులు వస్తాయని అంచనా
- ఇప్పటి వరకు 360 పశువులకు 12 రకాల పరీక్షలు
- నేడు ల్యాబ్ నుంచి పరీక్ష ఫలితాలు

తిరుపతి అర్బన్: పశువులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ప్రభుత్వం ఇప్పటికే 1962 ద్వారా పశువైద్య అంబులెన్స్‌లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పశువైద్య శిబిరాలు చేపట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాకు ఓ గ్రామాన్ని తొలి దశలో ఎంపిక చేశారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ నెల 7వ తేదీ మంగళవారం బండారుపల్లిలో మెగా పశు వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నారు.

ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి



మెగా పశువైద్య శిబిరానికి 1000 పశువులు వస్తాయని అంచనాలు వేస్తున్నాం. ఆ ప్రాంతంలోని పాడి రైతులు అందరికీ పశు వైద్యశిబిరం సమాచారం ఇచ్చాం. ఇప్పటికే 360 పశువులకు సంబంధించి రక్తం, పాలు, చర్మం, పేడ తదితర 12 రకాల పరీక్షలు చేపట్టాం. ఆ మేరకు ల్యాబ్ నుంచి ఫలితాలు సోమవారం రానున్నాయి. వాటి ఆధారంగా పశువులకు చికిత్స చేయనున్నాం. అవసరమైన వాటికి ఆపరేషన్లు సైతం చేపడతాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా బండారుపల్లిని ఎంపిక చేశాం. తర్వాత జిల్లా వ్యాప్తంగా పశువైద్య శిబిరాలు నిర్వహిస్తాం. – రవికుమార్, జిల్లా పశు వైద్యాధికారి

జగనన్న ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న శెట్టిపల్లి వాసులు

తిరుపతి మంగళం: తాత ముత్తాతల కాలం నుంచి దశాబ్దాలుగా నానుతున్న శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించి వేలాదిమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని శెట్టిపల్లి రైతులు తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిని తిరుపతిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తరతరాలుగా వేధిస్తున్న సమస్య తొలగిపోవడంతో శెట్టిపల్లివాసులంతా సంబరాల్లో మునిగితేలుతున్నారు. సంక్లిష్టమైన సమస్యను పరిష్కరించిన ఘనత భూమన కుటుంబానికే దక్కుతుందన్నారు. ఇంత మేలు చేసిన ఎమ్మెల్యే తనయుడు భూమన అభినయ్‌రెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని శెట్టిపల్లి రైతులు స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

నగరి : ప్రభుత్వ సాయం అంటే అది పెద్దలకు మాత్రమే పేదలకు కాదు అన్న కాలం పోయింది. నిరుపేదలకు వెన్నుదన్నుగా నిలిచే ప్రభుత్వం ప్రస్తుతం నడుస్తోందని మరోమారు నిరూపితమైంది. ఇటీవల వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ ప్రమాదానికి గురై మృతిచెందిన నగరి మున్సిపల్ పరిధి కీళపట్టుకు చెందిన సంజయ్ అలియాస్ డేవిడ్ కుటుంబానికి మంత్రి ఆర్కేరోజా ఆదివారం రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఏకైక ఆధారమైన ఇతను లేకపోవడంతో నిరుపేద కుటుంబం దీనావస్థకు వెళ్లిపోవడాన్ని అర్థం చేసుకున్న మంత్రి అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి, వారి పరిస్థితిని వివరించి రూ. 5 లక్షలు అందేలా చేశారు. ఆదివారం మృతుని తల్లి మల్లికకు క్యాంప్ కార్యాలయం వద్ద చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు సత్కరించి కృతజ్ఞతను చాటుకున్నారు. స్థానిక నాయకులు చంద్రారెడ్డి, కౌన్సిలర్ యాకోబ్, శ్రీనివాసులు, వజ్రవేలు, రవి, యోవాన్, చిన్నబ్బ, జబరాజ్, సుబ్రమణ్యం, ఆరుముగం, అరుల్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని తల్లికి చెక్కును అందజేస్తున్న మంత్రి ఆర్కే రోజా

సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు



ప్రతికూల వాతావరణంతో బోట్లు ఒడ్డుకు లాగుతున్న మత్స్యకారులు

వాకాడు: వారం రోజులుగా సముద్రంపై ప్రతికూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. మరో పక్క పోరు గాలి, మత్స్యకారులను వేటకు వెళ్లనీయకుండా అడ్డుకుంటోంది. ప్రస్తుతం సముద్రంలో మత్స్యసంపద ఆశించినంతగా ఉన్నప్పటికీ ప్రతికూల వాతావరణం నేపథ్యంలో జాలర్లు సముద్రంలోకి వెళ్లడం లేదు. దీంతో బోట్లను తీరంలో లంగరు వేయాల్సివచ్చింది. కొందరు మత్స్యకారులు సాహసించి వేటకెళ్లినా బోట్లు సముద్రంపై ఒక్క చోట నిలబడక తిరగబడుతున్నాయి. నెల క్రితం వరకూ సముద్రంలో వలేసి రోజంతా గాలించినా ఒక్క చేపైనా దొరికేదికాదు. అలాంటిది నెల రోజులుగా సముద్రంలో మత్స్య సంపద కనిపిస్తోంది. మత్స్యకారుల శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మండలంలోని 13 మత్స్యకార గ్రామాల్లో 325 ఆయిల్ ఇంజిన్ బోట్లు ఉండగా అందులో దాదాపుగా 278 బోట్లు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన బోట్లు ఉప్పు కాలవల్లో వేటాడి జీవనం సాగిస్తున్నారు. ఒక్కో బోటుపై దాదాపు 3 నుంచి 5 కుటుంబాల వరకు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు



అమ్మవారిని దర్శించుకున్న లోకాయుక్త చీఫ్ జస్టిస్ లక్ష్మణరెడ్డి



అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. లోకాయుక్త చీఫ్ జస్టిస్ లక్ష్మణరెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జయసూర్య వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వారికి ఏఈఓ రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అవినీతి నిర్మూలనతోనే సమాజ అభివృద్ధి


మారథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న యూనియన్ బ్యాంక్, విజిలెన్స్ అధికారులు

తిరుపతి సిటీ : అవినీతి నిర్మూలనతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రాంప్రసాద్, విజిలెన్స్ ప్రధాన అధికారి కే గిరిధర్ పేర్కొన్నారు. అవినీతి నిర్మూలనపై ఆదివారం నిర్వహించిన మారథాన్ రన్ ర్యాలీలో భాగంగా ఎస్వీ యూనివర్సిటీలోని ప్రాంతీయ కార్యాలయం నుంచి తిరుపతి టౌన్ క్లబ్ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉప ప్రాంతీయ కార్యాలయ అధికారి దాస్యం శ్రీనివాస్, అభిమన్యు, ఎల్డీఎం సుభాష్, ప్రాంతీయ అధికారి సలహాదారు గోపాలకృష్ణ, గుంటూరు రవికుమార్ చీఫ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టి కె స్ట్రీట్ బ్రాంచ్, తిరుపతి

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1))

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టి కె స్ట్రీట్ శాఖ, ఇంటి నెం.8-3-310, కొత్త వీధి, టి.కె.స్ట్రీట్, తిరుపతి, తిరుపతి జిల్లా యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ 14.08.2023 న డిమాండ్ నోటీసు జారీచేయటమైనది.

ఋణగ్రహీతలు : శ్రీ మల్లవరం విజయ్ భాస్కర్ రెడ్డి, తండ్రి : శంకర్ రెడ్డి, శ్రీ మల్లవరపు కిషోర్ కుమార్ రెడ్డి, తండ్రి : శంకర్ రెడ్డి
సహ-ఋణగ్రహీతలు/హామీదారు : శ్రీమతి చిందేపల్లి సుమలత, భర్త : మల్లవరం విజయ్ భాస్కర్ రెడ్డి

వార్లను నోటీసులో తెలియజేయబడిన తేది.08.08.2023 నాటికి రూ.11,22,576.22 పై (అక్షరాల పదకొండు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) అంగీకరించిన రేటు ప్రకారం వర్తించు వడ్డీతో సహా నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని తేది.01-11-2023 న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీతలకు హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు అయినా ఋణగ్రహీతల బకాయి తేది.30.09.2023 నాటికి రూ.10,97,459.09 పై (అక్షరాల పది లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల యాభై తొమ్మిది రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయని తెలియజేయటమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయం గురించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను పరిశీలించవలెను.

స్థిరాస్తి వివరములు

తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, నెం.10 గాజుల మండ్యం గ్రామ ఖాతా మరియు గ్రామ పంచాయితీ, వార్డు నెం.4, సాయిబాబా వీధి @ పడమి వీధి నివాస ఏరియా, డి.నెం.4-97, 4-97/1, 4-97/2, సర్వే నెం.849/బి1 లో 3191.25 చ॥అ॥ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం శ్రీ ఎమ్ కిషోర్ కుమార్ రెడ్డి మరియు శ్రీ ఎమ్ విజయ భాస్కర్ రెడ్డి గార్లకు చెందినది. హద్దులు : తూర్పు : దాతకు చెందిన లైను, పడమర : రోడ్, ఉత్తరం : ఎమ్ అనసూయమ్మ గారి డి.నెం.4-96 తో ఉన్న ఇల్లు, దక్షిణం : కె మోహనయ్య, కె చంద్రమ్మ గార్ల ఇల్లులు మరియు కె చెంగయ్య గారికి చెందిన ఇల్లు + ఖాళీ స్థలం.

తేది : 01-11-2023
స్థలం : తిరుపతి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పవర్ ఫుల్

ఉమ్మడి జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.94.86 కోట్లతో 34 కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించనుంది. మార్చిలోపు వీటిని ప్రారంభించాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది. విద్యుత్ పరికరాల వాడకంతో పాటు సర్వీసులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఓవర్ లోడ్‌తో లైన్ ట్రిప్, లైన్‌లాస్‌లు చోటు చేసుకుంటున్నాయి. లో-ఓల్టేజీ సమస్యలు తలెత్తుతుండడంతో వాటి నివారణ కోసం ఉమ్మడి జిల్లాలో సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. మార్చిలోపు అందుబాటులో తీసుకురావాలని యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు.

- మెరుగైన విద్యుత్ సరఫరాకు ముమ్మర చర్యలు
- రూ.94.86 కోట్ల వ్యయంతో కొత్తగా 34 సబ్‌స్టేషన్లు
- వ్యవసాయానికి మరింత నాణ్యంగా..
- బ్రేక్‌డౌన్స్, లైన్ లాస్‌లకు స్వస్తి


సదుంలోని తిమ్మనాయనపల్లెలో సబ్‌స్టేషన్ పనులు


చిత్తూరు అనుపల్లెలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు రూ.94.86 కోట్లతో 34 కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అన్ని రకాల సబ్‌స్టేషన్లు కలిపి మొత్తం 456 ఉన్నాయి. ఇవి కాకుండా కొత్తగా 33/11 సబ్‌స్టేషన్లు 34 మంజూరయ్యాయి. ఇందులో 10 సబ్‌స్టేషన్ పనులు జరుగుతుండగా, మిగిలిన 24 సబ్‌స్టేషన్లను సాంకేతికంగా ప్రారంభించారు. ఒక్కొక్క సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2.79కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ లెక్కన 34 సబ్‌స్టేషన్లకు రూ.94.86 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఒక్కో సబ్‌స్టేషన్ను 7వేల హెచ్‌పీ సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్నారు. ఆ లెక్కన మొత్తం 34 సబ్‌స్టేషన్ల పరంగా 2.38 లక్షల హెచ్‌పీ సామర్థ్యంతో అందుబాటులోకి తెనున్నారు. రొంపిచెర్ల, సదుం, సోమల, చౌడేపల్లె, పుంగనూరు, పులిచెర్ల, తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి, పెనుమూరు ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. మార్చి నాటికి అన్ని సబ్‌స్టేషన్లను ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో చిత్తూరులోని అనుపల్లె, తిరుపతిలోని తొండవాడ, ఏర్పేడులోని చిందేపల్లె జగనన్న కాలనీలో సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారు. ట్రాన్స్‌కో నిర్మాణ విభాగం ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ జరుగుతోంది. గతంలో ఒకేసారి ఇంత పెద్దస్థాయిలో సబ్‌స్టేషన్ల నిర్మాణం ఎప్పుడూ జరగలేదు. ప్రస్తుతం ఆర్‌డీఎస్‌ఎస్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పల్లెలకు త్రీ ఫ్యూజ్ సరఫరా కోసం రూ.1000 కోట్లతో పనులు జరుగుతున్నాయి.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 19.60 లక్షలు సర్వీసులు ఉండగా, అందులో వ్యవసాయ సర్వీసులు 3.20 లక్షలకు పైగా ఉన్నాయి. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మరో ముందడుగు పడింది. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లో-ఓల్టేజీ సమస్య తలెత్తకుండా మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారు. జిల్లాలో బోర్లపై ఆధారపడి పంటలు పండించేవారు అధికంగా ఉన్నారు. లైన్‌కు చివర ఉన్న రైతు వరకు ఎలాంటి సమస్యా లేకుండా కరెంటు సరఫరా చేయాలన్న ఉద్దేశంతో సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. వీటిని కనీసం మరో ఆరునెలల్లో పూర్తి చేయాలన్నది అధికారుల లక్ష్యం.

కొత్త సబ్‌స్టేషన్లు అందుబాటులోకి వస్తే

- విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఉండవు
- తరుచూ బ్రేక్ డౌన్ వంటి ఇబ్బందులను అధిగమించవచ్చు
- వ్యవసాయానికి లో ఓల్టేజీ లేకుండా మెరుగైన కరెంటు ఇవ్వొచ్చు
- సబ్‌స్టేషన్లు ఎక్కువగా ఉండడం వల్ల విద్యుత్ నష్టాలను అరికట్టవచ్చు
- ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు వంటివి కాలిపోవడానికి వీలుండదు.

మార్చి లోపు ప్రారంభిస్తాం



“ చిత్తూరు ఉమ్మడి జిల్లాలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ల పనులు పూర్తయితే మెరుగైన విద్యుత్ సరఫరాను వినియోగదారులకు అందించవచ్చు. మార్చిలోపు వీటిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్మాణ విభాగం ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. వీటి ద్వారా మెరుగైన సరఫరాను అన్ని రంగాలకు అందిస్తాం. వ్యవసాయ సర్వీసులు, లోడ్ అధికంగా ఉండే ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. – కృష్ణారెడ్డి, ఎస్‌ఈ ట్రాన్స్‌కో

దుండగులంతా ఒకే డ్రెస్ కోడ్

- బంగారు ఆభరణాల చోరీ కేసు
- సీసీ ఫుటేజీలో గుర్తించిన పోలీసులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో చోరీకి గురైన రూ.22 లక్షల విలువైన బంగారు ఆభరణాల కేసులో నిందితుల కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. కీర్తన బంగారు ఆభరణాల తాకట్టు రుణాల కంపెనీకి సంబంధించి, 880 గ్రాముల బంగారు ఆభరణాలను ఆ సంస్థ ఉద్యోగి జాన్ బాబు కారులో వదిలి లాడ్జిలోకి వెళ్లిన సమయంలో చోరీ అయిన విషయం తెలిసిందే. ఇందులో సంస్థ ఉద్యోగి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా ఉన్నప్పటికీ.. పట్టపగలు నిత్యం జన సంచారం ఉండే రోడ్డుపై కారు అద్దాలు పగులగొట్టి దుండగులు చోరీ చేయడం సంచలనంగా మారింది. ప్రతి నెలా జరిగే క్రైమ్ మీటింగుల్లో రోడ్లపై నిత్యం పోలీసులు కనిపిస్తుండాలని పదే పదే ఎస్పీ చెబుతున్నా కూడా జిల్లా కేంద్రంలోనే పోలీసుల తీరుపై ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఓ చోట సీసీ ఫుటేజీలో నిందితులు నలుగురుగా గుర్తించిన పోలీసులు.. అందరూ ఒకే యూనిఫామ్ లాంటి డ్రెస్ కోడ్ వేసుకున్నట్లు తేల్చారు. నిందితులంతా బస్సులో తమిళనాడులోని కాట్పాడికి వెళ్లినట్లు సమాచారం. అక్కడి నుంచి ఎటువైపు వెళ్లారనే విషయంపై వేలూరు పోలీసులతో సమన్వయం చేసుకుని చిత్తూరు పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

చోరీ కేసులో ఐదుగురి అరెస్టు


స్వాధీనం చేసుకున్న నగలను పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

- 15 వాహనాలు, బంగారు, వెండి వస్తువులు స్వాధీనం
- జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైం: దొంగతనాలకు పాల్పడుతు న్న ఐదుగురు నిందితులను చంద్రగిరి పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పరమే శ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశామన్నారు. వారి నుంచి 362 గ్రాముల బంగారు, 100 గ్రాముల వెండి వస్తువులతోపాటు, రూ.1.9లక్షల నగదు 15 ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బోరు మోటార్, ఐరన్ కట్టర్, గ్రైండర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటి విలువ సుమా రు రూ.40 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఐదుగురు 28 కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు. ఇటీవల కాలంలో దొంగతనాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏఎస్పీ విమల్ కుమారి, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్, సీఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిషేధిత రసాయనాలతో తయారు చేసిన బాణాసంచా విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా టపాసులు తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. లైసెన్స్ కలిగిన వారు మాత్రమే ప్రభుత్వ నిబంధనలకు లోబడి బాణసంచా తయారీ, విక్రయాలు చేయాలన్నారు. దుకాణాల వద్ద నీరు, ఇసుక అగ్నిమాపక సామగ్రి తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రీన్ క్రాకర్స్ ముసుగులో నిషేధిత రసాయన వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
■ AP పారా మెడికల్ బోర్డు గుర్తింపు పొందిన శ్రీ కృష్ణ చైతన్య కాలేజ్, చిత్తూరు నందు DMLT కోర్సుకు కన్వీనర్, మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. హాస్టల్ వసతికలదు. సంప్ర: 94403 45552, 81211 31200.

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

■ శ్రీకాళహస్తి సమీపంలో 30 ఎకరాల మామిడి తోట పొలం కలదు. ఇందులో 11 సెంట్లు రూ.7 లక్షలు మాత్రమే. హామీ ఇవ్వబడిన ప్రకారం నెలవారీ రూ.5000/- (3 సం॥) రాబడిని పొందండి. సెల్: 80192 77811.

PLOT FOR SALE
■ 12 వేలకే అంకణం. ఏర్పేడు IIT దగ్గర దివ్య గార్డెన్‌లో ఎర్రచందనం పెట్టుతోసహా, స్పాట్ రిజిస్ట్రేషన్, ఫైనల్ అప్రూవ్ ప్లాట్స్, డైరెక్ట్ ఓనర్. 9502774175, 7995992114.

■ తిరుపతి-ఏర్పేడు to వెంకటగిరి హైవే రోడ్డుకు దగ్గరగా IISER వెళ్లే దారిలో రోడ్డుకు ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్స్‌తో Tuda అప్రూవల్స్‌తో పూర్తి 100% రెసిడెన్షియల్, కమర్షియల్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ఈ దీపావళి పండగ సందర్భంగా Plot అగ్రిమెంట్ చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్ కలదు. ✆ 9505502346.

■ హైదరాబాద్ to షాద్‌నగర్ మధ్యలో బెంగళూరు హైవేకి అతి దగ్గరలో HMDA, DTCP అప్రూవల్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్స్ తక్కువ ధరలో 10K to 17K. బ్యాంక్ లోన్ avlb. Ph : 9090886887

TOLET
■ Show Room / Restaurant Space available for Rent. JDR Arcade, Vedantha Puram, R.C.Road, Near Gopi Krishna Oil Mill, Tirupati, 9866504468, 9866535602.

■ A/c Party Hall for Rent (In Door & Out Door)+A/c Rooms also available JDR Gardens, Vedanthapuram, RC Road, Near Gopi Krishna Oil Mill, Tirupati, 9866504468, 9866535602.

Services

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టీచర్ అగ్రికల్చర్ ఏజెంట్ DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. 9990752820.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact : for more info: 9398743067

Wanted

■ వశిష్ట అసోసియేట్ నందు 10th, Inter.అభ్యర్థులు స్త్రీ/పు. అర్జెంటుగా కావలెను. జీతం: 18K + Online are Available, సంప్ర: 8790139024.

■ తిరుపతిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్& ASO కావలెను. జీతం: 9,000-12,000, సంప్రదించండి సెల్: 9347107832, 8125223207.

■ మ్యారేజ్ ఆఫీసుకు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్ Customer Relationship Manager కావలెను. Q:Inter,డిగ్రీ,జీ:12,000-15,000+Incentives, only Females (Work Officeలో మాత్రమే). V.V.మహల్‌రోడ్, తిరుపతి.✆ 99594 45978.

■ నర్సులు కావలెను. తిరుపతి శారదనగర్ అమర్ రాజా దగ్గర అనుభవం కల్గిన ANM,GNM టైమింగ్ 8 A.M to 8 P.M మా క్లినిక్‌లో పనిచేయుటకు కావలెను. S: 9,000 to 10,000, 82472 09448.

■ జిల్లాలోని అన్ని మండలాలకు డిజిటల్ (ఆధార్ సెంటర్) సర్వీసెస్ సెంటర్ నిర్వహించుటకు మేనేజర్లు, ఆపరేటర్లు కావలెను. 9000226327.

■ WANTED Need Telecallers, Qual:10th above, Sal:10K-16K+ Incentives, Place: Tirupati, Call: 8179895913.

■ కస్టట్టిప్స్ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీతం: 15000-40000/-, ఫ్రీ రూమ్+భోజనం. HYD, Ph: 7995984445

■ హెడీస్ బ్యూటీ పార్లర్ నందు అనుభవం గల లేడీ బ్యూటీషియన్ కావలెను. డో.నెం. 5-5-345/ఎ.S.D. లేఅవుట్, స్నేహ హాస్పిటల్ వెనుక, తిరుపతి.✆ 9494150090, 9494150080.

■ Spot Joining. కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ ద్వారా అటెండర్, Computer.Op., Jr.Assistants, సూపర్‌వైజర్స్ & Pvt. Bank జాబ్స్ కలవు. Age: 18 to 37, జీ:18K to 22K. 82979 22999.

■ Wanted Batch Incharge Qualification Any Degree, Salary: 11000/- to 13000/- and Male Vice Principals Qualification Any Degree, Age Limit: 25 to 45 years, Salary upto: 20000/- and Female Floor Assistants (Unmarried) Qualification Any Inter/ Degree. Salary: Negotiable, working Location: Master Minds College, Tirupati. Contact: 8978180843, 9248733375

■ వర్క్ ఫ్రం హోమ్. డిజిటల్ వర్క్ వయస్సు 18 to 55 మధ్య. Qul: 10th /ఇంటర్/డిగ్రీ ఆపైన. Part/Full అవకాశం. Deenarmai 95155 54748

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) VJA, HYD, శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, డ్రైవర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. AP & TS అంతటా పర్యర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52828, 6281208656

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పిజి చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కూడా ఉంది. 7013216862

■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యుత్ మోటార్ వైర్ల చోరీ


తెగిన విద్యుత్ మోటారు వైర్లు

రామచంద్రాపురం: మండలంలోని నడవలూరు గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ మోటార్ వైర్లు చోరీ చేసిన సంఘటన వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు గ్రామంలోని దాదాపు 20 మంది రైతుల పొలాల వద్ద స్టార్టర్ల నుంచి మోటార్ల వరకు అమర్చిన రాగి వైర్లు చోరీ చేసుకు వెళ్లారు. కొంత మంది రైతుల పొలాల్లోని స్టార్టర్లు, అరటి గెలలు చోరీ చేసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శనివారం అర్ధరాత్రి వరకు 70,250 మంది స్వామివారిని దర్శించుకోగా 43,014 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.14 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా, దర్శన టికెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

కాణిపాకంలో పవిత్రోత్సవాలు పరిపూర్ణం


కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఆలయ అర్చక, వేదపండితులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీవరసిద్ధి ఆలయంలో నాలుగు రోజుల పవిత్రోత్సవాలు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా పరిపూర్ణమయ్యాయి. ఉదయం పవిత్రోత్సవాలకు ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, దాత రమణ దంపతులు పూజా సామాగ్రిని మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అనంతరం అలంకార మండపంలో ఏర్పాటు చేసిన కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆరవ కాల పూజ అవభృథోత్సవం, మహా పవిత్ర సమర్పణ, ద్రవ్యాహుతి, మహా పూర్ణాహుతి సమర్పించి కలశోద్వాసన చేశారు. కలశాలను ఊరేగించారు. అనంతరం మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు జయశ్రీ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

అబాకస్ సాధనతో మేధో సంపత్తి


అబాకస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో ముఖ్య అతిథులు

తిరుపతి ఎడ్యుకేషన్ : అబాకస్ సాధనతో పిల్లల్లో మేధో సంపత్తి పెరుగుతుందని ఏఎస్పీ బీహెచ్.విమలకుమారి తెలిపారు. ధరణి అబాకస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబాకస్‌పై జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చాటిన వివిధ రాష్ట్రాలకు చెందిన 390 మంది విద్యార్థులకు ఆదివారం తిరుపతిలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ట్రోఫీలు, పతకాలు, సర్టిఫికెట్లను అందించారు. దీనికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ధరణి అబాకస్ డైరెక్టర్ ఎం.రవికుమార్, గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్, చంద్రగిరి డీఎస్పీ టిడి.యశ్వంత్, జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్ ఎ.సచ్చిదానందమూర్తి, ప్రభుత్వ వైద్యశాఖ లీగల్ అడ్వైజర్ ఎండి.తయూబ్, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గూడూరుకు చేరిన సీపీఎం బస్సు యాత్ర


మాట్లాడుతున్న సీపీఎం నేత ఎంఏ గఫూర్

గూడూరురూరల్ : రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ కోరారు. సీపీఎం తలపెట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఆదివారం గూడూరు పట్టణానికి చేరుకుంది. స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకున్న ఈ యాత్రకు స్థానిక నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు. అక్కడే ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మున్సిపల్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ సమస్యలను సీపీఎం నాయకులకు వివరించారు. ఎంఏ గఫూర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ విజయవాడలో ఈనెల 15వ తేదీన తలపెట్టిన ప్రజా రక్షణ భేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు ఉమామహేశ్వరరావు, భాస్కరయ్య, నాగరాజు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ఎన్నికలతో అవినీతి అంతం


క్రీడాకారుడు శ్రీకాంత్, సినీనటుడు రాజేంద్రప్రసాద్

తిరుమల: దేశం బాగుండాలంటే ప్రధాని, ముఖ్యమంత్రి పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే 80 శాతం అవినీతిని అంతం చేయవచ్చని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. ఆదివారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన డిప్యూటీసీఎం మీడియాతో మాట్లాడుతూ, దేశం బాగుపడాలంటే ప్రధానికి, సీఎంకి నేరుగా ఎలక్షన్ పెట్టాలని, 8 నెలల్లో పార్టీ పెట్టి సీఎం అయిన ఎన్టీఆర్‌ను చూసి గెలిచిన ఎమ్మెల్యేలను చంద్రబాబు ఎలా కొన్నాడో అందరికీ తెలుసన్నారు. నేరుగా ఎన్నికలు పెడితే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో పోటీపడిన ఎవరికీ కనీసం డిపాజిట్లు కూడా దక్కవన్నారు. జగన్ గాలితో గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబుకు అమ్ముడు పోయారన్నారు. చంద్రబాబుకి అమ్ముడు పోయిన దరిద్రులకు ఓటు వేశామనే బాధ ప్రజల్లో ఉందని చెప్పారు. డైరెక్ట్ ఎన్నికల ద్వారా అమ్ముడు పోయే రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు. చంద్రబాబు నీతిమంతుడు అంటే ఎవరూ నమ్మరని, ఆయన హయాంలో ఒక ఎస్సీ, ఎస్టీ గానీ గెలవలేదని గుర్తుచేశారు. ఆయనకంటే ముందు ఎమ్మెల్యే పెద్దారెడ్డి, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్, సినీ నటుడు రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు

మీ ఎంపికకు సులువైన మార్గం
సాక్షి
APPOINTMENTS
ఉద్యోగావకాశములు
తక్కువ ధరకే ప్రకటన సౌలభ్యం
ప్రతి మంగళ, శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.
SAKSHI
✆ 99122 20586
99516 02971
Mail id: tptadvtsakshi@gmail.com